# నేడే స్వాతంత్ర్య దినం.. వీరుల త్యాగ ఫలం

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశాన్ని బ్రిటిష్‌వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ 18వ శతాబ్ది చివరి వరకు దేశంలోని చాలా భాగాన్ని తమ పరిపాలన, కొన్ని రాజ్యాలను తమ ప్రభావం కిందకు తీసుకువచ్చారు.. 19వ శతాబ్ది తొలి నాటికి వారి ఆధిపత్యం పూర్తిగా స్థిరపడిపోయింది.. 1858 వరకూ భారతదేశ సార్వభౌములుగా మొఘల్ పరిపాలకులే ఉన్నా, 19 శతాబ్ది తొలినాళ్లనుంచే వారి గౌరవాన్ని తగ్గిస్తూ వచ్చారు.. చివరకు 1857లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం జరిగి సిపాయిలు, రాజులు అందులో ఓడిపోయాకా 1858లో బ్రిటిష్ రాణి భారత సామ్రాజ్యధినేత్రి అయ్యాకా దేశం బ్రిటీష్ పాలన కిందికి వచ్చింది.. బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరాటాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారు.. ప్రపంచ రాజకీయాల నేపథ్యం లోనూ, ఉప్పుసత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం, విదేశీ వస్తు బహిష్కరణ లాంటి ఉద్యమాలు, దీక్షలు, తిరుగుబాటుల ఫలితంగా దేశానికి 1947 ఆగస్టు 14న అర్ధరాత్రి సమయంలో స్వాతంత్ర్యం వచ్చింది..బ్రిటీష్ ఇండియా ఆఖరు గవర్నర్ జనరల్ మౌంట్ బాటన్ 1948లో నిర్ణీతమైన స్వాతంత్ర్య దినాన్ని కాస్తా ముందుకు జరుపుతూ 1947 ఆగస్టు 15న జరగాలని నిర్ణయించారు.. రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ లొంగుబాటుతో ముగిసిపోయిన రోజు ఆగస్టు 15 కావడంతో భారత స్వాతంత్ర్యానికి దానిని ఎంచుకున్నారు బాటన్.. విభిన్న సంస్కృతులకు, విభిన్న ఆచారాలకు నిలయమైన భారతావనిలో విదేశీయులు ప్రవేశించి భారతీయులనందరినీ బానిసలుగా చేసి రాజ్యమేలిన చీకటి రోజుల నుంచి తొలిసారి వెలుగులను చవిచూసిన ఆగస్టు 15 అంటే భారతీయులకు అతి పెద్ద శుభదినం..తరాలు మారినా మనుషులు మారినా ఆ శుభదినాన ప్రతి ఒక్కరు భరతమాతను ఒక్కసారైనా మదిలో తల్చుకుంటారు.. భారతమాత దాస్యశృంఖలాలకు తెంచేందుకు ప్రాణాలను తృణప్రాయంగా భావించిన అమర వీరులను సైతం ప్రతి ఒక్కరూ స్మరించుకుంటారు..స్వాతంత్ర్యం కోసం పోరాడటం, స్వాతంత్ర్యం సంపాదించడం అన్న అంశం ప్రతి దేశ చరిత్రలోనూ ప్రస్ఫుటంగా గోచరిస్తుంది.. అయితే ఆ దేశాల స్వాతంత్ర్య సంగ్రామానికి, భారత స్వాతంత్ర్య సంగ్రామానికి చాలా తేడా ఉంది.. ఆయా దేశాల స్వాతంత్ర్య సంగ్రామానికి ఎవరో కొందరు మాత్రమే ప్రాతినిధ్యం వహించి వారి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించడం జరిగింది.. కానీ మహాత్మగాంధీ స్వాతంత్ర్యం లభించిన రోజున ఢిల్లీకి వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న బెంగాల్‌లోని నోవాఖలీలో ఉన్నారు..అక్కడ ఆయన హిందూ, ముస్లింల మధ్య మత ఘర్షణలను అడ్డుకోడానికి నిరాహారదీక్ష చేస్తున్నారు.. ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం వస్తుందనే విషయం పక్కాగా తెలియగానే జవహార్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌బాయిపటేల్ మహాత్మాగాంధీజీకి లేఖరాసారు.. అందులో ఆగస్టు 15 మొదటి స్వాతంత్ర దినోత్సవం అవుతుంది.. మీరు జాతిపిత, ఇందులో పాల్గొని మీ ఆశీస్సులు అందించండి అని కోరారు. కాగా గాంధీజీ ఆలేఖకు సమాధానం ఇచ్చారు.. అందు లో కలకత్తాలోని హిందూ ముస్లింలు ఒకరి ప్రాణా లు ఒకరు తీసుకుంటున్నప్పుడు నేను సంబరాలు జరుపుకోవడానికి ఎలా రాగలను.. ఈ ఘర్షణలు ఆపడానికి నేను నా ప్రాణాలైనా ఇస్తానన్నారు..ఇక చేసేది లేక జవహార్‌లాల్ నెహ్రూ తన చారిత్రక ప్రసంగం(ట్రిస్ట్ విత్ డెస్టినీ)ను ఆగస్టు 14 అర్ధరాత్రి వైస్రాయ్ లాంజ్(ప్రస్తుత రాష్ట్రపతి భవన్) నుంచి ఇచ్చారు.. నెహ్రూ అప్పటికి ప్రధానమంత్రి కాలేదు.. ఆయన ప్రసంగాన్ని ప్రపంచమంతా విన్నది..కానీ గాంధీ ఆ రోజు 9 గంటలకే నిద్రపోయారు..చివరి సారిగా లార్డ్ మౌంట్ బాటన్ 1947 ఆగస్టు 15న తన కార్యాలయంలో పనిచేసారు.. మధ్యాహ్నం నెహ్రూ ఆయనకు తన మంత్రిమండలి సభ్యుల జాబితాను అందించారు..తర్వాత ఇండియా గేట్ వద్ద ప్రిన్సెస్ గార్డెన్‌లో ఒక బహిరంగ సభలో మాట్లాడారు.. ప్రతి స్వాతంత్ర్య దినోత్సవం రోజున భారత ప్రధానమంత్రి ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగరవేస్తారు.. కానీ, 1947 ఆగస్టు 15న మాత్రం ఇలా జరగలేదు.. లోక్‌సభ సెక్రటేరియట్ లోని పత్రాలప్రకారం 1947 ఆగస్టు 16న నెహ్రూ ఎర్రకోటపై భారత జెండాను ఎగురవేసినట్లు తెలుస్తోంది.. భారత వైస్రాయ్ లార్డ్‌మౌంట్ బాటన్ ప్రెస్ సెక్రటరీ కాంప్‌బెల్ జాన్సన్ వివరాల ప్రకారం మిత్ర దేశాల సేనల ముందు జపాన్ లొంగిపోయి, 1947 ఆగస్టుకు రెండుఏళ్లు అయిన సందర్భంగా భారతదేశానికి స్వాతంత్రం ఇవ్వాలని నిర్ణయించారు.. అయితే ఆగస్టు 15 వరకూ భారత్, పాకిస్థాన్ మధ్య సరిహద్దు రేఖను నిర్ణయించలేదు.. దానిని ఆగస్టు 17నరాడ్‌క్లిఫ్ లైన్‌గాప్రకటించారు.. భారతదేశానికి పరాయి పాలన నుండి విముక్తి లభించినా దేశానికి అప్పటి వరకూ జాతీయగీతం ఏదీ లేదు.. జనగణమన గీతాన్ని రవీంద్రనాథ్ ఠాగూర్ 1911 లోనే రాసి ఉంచారు.. అయితే అది 1950లో జాతీయ గీతం గౌరవాన్ని పొందింది..

**"జనగణమన జాతీయ గీతం..**
**మన పెదవుల్లో మెదిలే తారకమంత్రం..**
**కాశ్మీరం నుంచి కన్యాకుమారం..**
**భిన్న సంస్కృతుల సమాహారం..**
**ప్రాణాలను కాపాడే సైనికులకు వందనం..**
**ఆకలి తీర్చే కర్షకులకు అభినందనం..**
**ఉగ్రవాదం, అవినీతిని నిర్మూలిద్దాం..**
**తుప్పపట్టిన చట్టాలను సవరిద్దాం..**
**విద్యా వైద్యం అందరికీ అందేలా చూద్దాం..**
**కుల, మత రాజకీయాలను నశింపచేద్దాం..**
**ఆడవారిని, వృద్ధులను గౌరవిద్దాం..**
**కన్న ఊరు అభివృద్ధికి సాయం చేద్దాం..**
**మనమంతా సోమరితనాన్ని వదిలి కష్టపడదాం..**
**భారత దేశాన్ని అగ్రగామి రాజ్యంగా మార్చుద్దాం"..**

## కన్నుల పండువగా మహా రథోత్సవం

**మంత్రాలయం, ఆగస్టు 14,ప్రభాతవార్త:** వేద పండితుల మంత్రాచ్చోరణలు,మంగళ వాయిద్యాలు,డోలు శబ్దాలు,గొరవయ్యల నృత్యాలు,హరిదాస కీర్తనలు భక్తుల వివిధ వేషధారణల మధ్య శ్రీ రాఘవేంద్రస్వామి మహా రథోత్సవ వేడుకలు ఆదివారం కన్నుల పండువగా జరిగాయి.ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో స్వామివారి 351వ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా స్వామివారికి మహా రథోత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవీల్లో భాగంగా ఐదవ రోజు స్వామి వారికి ఉత్తరారాధన వేడుకలు ఘనంగా నిర్వహించారు.నిత్యపూజల్లో భాగంగా వేకువజామునుంచే సుప్రభాత సేవ,నిర్మల విసర్జన సేవ,రాయర పాదపూజ.అష్టోదకం,కనకాభిషేకం,పంచామృతాభిషేకం,పల్లకిసేవ,మహా మంగళ హారతి నిర్వహించారు.అనంతరం మూల రాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి మహా పంచామృతాభిషేకం నిర్వహించి అశేష భక్తులమధ్య శ్రీమఠం ప్రాకారంలో స్వర్ణరథంపై ఉంచిఊరేగించారు. ఉత్తరారాధనలో భాగంగా పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు వసంతోత్సవం నిర్వహించారు.భక్తులపై రంగులు జల్లుతూ భక్తి పారవశ్యంలో మునిగి తేలారు.ఉత్సవ మూర్తులను అశేష భక్తులమధ్య శ్రీమఠం ప్రాకారంలోకి తీసుకువచ్చి మహా రథోత్సవంపై ఉంచారు.అనంతరం పీఠాధిపతి ప్రజలకు,భక్తులకు భవిష్యవాణి వినిపించారు.అనంతరం శ్రీమఠం పరిసరాల నుండి శ్రీ రాఘవేంద్ర సర్కిల్ వరకు మహా రథోత్సవం నిర్వహించారు.ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మహా రథంపై పూలుజల్లి ఉత్సవ మూర్తులకు అభిషేకం నిర్వహి ంచారు.మహా రథోత్సవం సందర్భంగా పలువురు శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకున్నారు. వీరిలో వైసిపి యువజన నాయకులు వై.ప్రదీప్‌రెడ్డి,టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి స్వామివారిని దర్శించుకొని ఆశీర్వాదం పొందారు.బెంగళూరు పట్టణానికి చెందిన శ్రీ ఎన్.వెంకటేషాచార్ చేసిన ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది.ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులను శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.డిఎస్‌పి వినోద్‌కుమార్,సిఐ భాస్కర్,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా బందోబస్తు నిర్వహించారు.ఈ వేడుకల్లో ఏపి నుండే కాక తెలంగాణ,కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు,కేరళ తదితర రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశీర్వాదం పొందారు.అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు:శ్రీ రాఘవేంద్రస్వామి సప్త రాత్రోత్సవాలలో భాగంగా ఐదవ రోజు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఇందులో భాగంగా నంజన్‌గూడ పట్టణానికి చెందిన శ్రీమతి రేఖాభట్ చేసిన దాసవాణి కార్యక్రమం భక్తులను అలరించింది.అదేవిధంగా హుబ్బళ్ళి పట్టణానికి చెందిన పండిట్ శ్రీ వెంకటేష్‌కుమార్ చేసిన హిందుస్థాన్ సంగీత కార్యక్రమం భక్తులను అలరించింది.ఉడిపి పట్టణానికి చెందిన భార్గవి నృత్యం గ్రూప్‌వారు చేసిన భరతనాట్య కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్,ఏఏఓ మాధవశెట్టి,మేనేజర్లు ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్ జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,పిఆర్ఓ వ్యాసరాజాచారి,ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆంపియర్ విద్యుత్ స్కూటర్లను సద్వినియోగం చేసుకోండి..

**కల్లూరు, ఆగష్టు,14,ప్రభాతవార్త :** ఇటీవల పెరుగుతున్న ఇంధన ధరల నుండి ద్విచక్ర వాహనదారులు విముక్తి పోందాలంటే విరివిగా విద్యుత్ ద్వారా నడిచే స్కూటర్లను కోనుగోలు చేసి తమ ప్రయాణాన్ని సాగించినప్పుడే అది సాధ్యమవుతుందని బ్యాంక్ ఆఫ్ ఇండియా రాయలసీమ రీజినల్ మేనేజర్ ఎం సూర్యప్రకాష్ పేర్కొన్నారు. ఈమేరకు ఆంపియన్ విద్యుత్ స్కూటర్ల స్టోర్‌ను సూర్యప్రకాష్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీవ్స్ కాటన్ లిమిటెడ్ కు పూర్తి అనుబంధమైన విద్యుత్ మొబిలిటీ అనుబంధ సంస్థ గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీకు చెందిన విద్యుత్ ద్విచక్ర స్కూటర బ్రాండ్ ఆంపియర్ తమ నూతన ఈవీ డీలర్ షిప్‌ను కర్నూలులో లక్ష్మీ మోటర్స్ కింద ప్రార ంభించినట్లు వెల్లడించింది.ఈడిలర్‌షిప్‌తో కర్నూలులో బ్రాండ్ యొక్క కార్యకలాపాలు మరింత విస్తృతం కానున్నాయి. ఈస్టోర్‌లో ఆంపియర్ ఉత్పత్తులతో పాటుగా అదనపు ఈవీ వనరులు సైతం అందించనున్నారు.యు కాన్ ప్లాజా ఎదురుగా మేడమ్ కాంపౌండ్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా చేస్తామని లాస్ట్‌మైల్ కనెక్టివిటీ మరింత మెరుగుపరుస్తామనే వాగ్దానం పునరుద్ఘాటిస్తుంది.సీఈవో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ బెహల్ మాట్లాడుతూ కర్నూలులో మా నూతన డీలర్‌షిప్ స్టోర్ ప్రారంభించడం పట్ల చాలా సంతోషంగా ఉన్నామన్నారు.

## రోటరీక్లబ్ అధ్వర్యంలో డా.రవీంద్రనాధ్‌కు సత్కారం



**నంద్యాల, ఆగష్టు 14, ప్రభాతవార్త:** కులమత వర్గ వైషమ్యాలకు అతీతంగా ఆదర్శంగా నిలిచి ప్రజలకు చక్కని మారగదర్శకం చేసిన గొప్ప మహనీయుడు కాదర బాదర నరసింగరావు వారసుడిగా డా.రవీంద్రనాధ్‌కూడ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి గొప్పవ్యక్తిగా ఉన్నారని రోటరీమిడ్ టౌన్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, కేశవమూర్తిలు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నరసింగరావు కుమారుడిని ఆదివారం సత్కరించారు. జాతీయ ఉద్యమంలో పాల్గొని దీనజనసేవా, హరిజనసేవా, విద్యాసేవలు చేసి ప్రజల హృదయాల్లో నిలిచారన్నారు. డా.రవీంద్రనాధ్‌లు కూడ మాట్లాడుతూ తన తండ్రి మున్సిపల్ చైర్మన్‌గా ఉంటూ పట్టణ ప్రజలకు ఎన్నోసేవలు అందించారని గుర్తుచేశారు. పట్టణంలోని నడిబొడ్డున ఉన్న 4 ఎకరాల స్థలం పాఠశాలకు ఉచితంగా ఇచ్చామని పేర్కొన్నారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నేతలు ముత్తోజి వీరబ్రహ్మం, అన్నెం శ్రీనివాసరెడ్డి, శేషఫణి, బివి సుబ్బయ్య, గెలివి సుబ్రమణ్యం, ఆత్మకూరు సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, గ్రీన్‌సొసైటి అధ్యక్షులు దండు వెంకటేశ్వర్లు, మహబూబ్‌బాష, నీలకంఠమాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

– పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ




**నంద్యాల హాస్పటల్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలు పరిష్కారానికై ఈనెల 23న అన్ని విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని అందరి సహకరించాలని పిడిఎస్‌యు, ఎఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పేర్కొన్నారు. ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిస్కరించకపోతే ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో 2018 సంవత్సరంలో విడుదల చేసిన మెస్ బిల్లులు ఇప్పటికి అమలు అవుతున్నాయని పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్, కాస్మోటిక్‌చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీచేయాలని కోరారు. అఘమేఘాలమీద ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దుచేయాలని 3,4,5 తరగతుల విలీనాన్ని అపాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరక పాఠ్యపుస్తకాలు రాలేదని పేర్కొన్నారు. విద్యార్థులకు మొత్తం ఫీజులను ప్రభుత్వమే భరించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రఫీ, నాగరాజు,ధనుంజయుడు, నిరంజన్‌లతో పాటు ఎర్రిస్వామి, మనోహార్, ఓబులేసు, సాయి, నవీన్, నాని, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడుతున్న జాతీయజెండాలు



**వెలుగోడు, ఆగస్టు14,ప్రభాతవార్త :** వెలుగోడు పట్టణంతో పాటు మండలలోని ఇళ్ళు, వ్యాపారసంస్థలు, వాహనాలపై జాతీయజెండాలు అదివారం రెపరెపలాడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం 75వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలను ప్రతి ఒక్కరు పాల్గొనాలనే ఉద్దేశంతో అజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఫించన్‌దారులకు జాతీయజెండాలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టరన్నారు. అందులో భాగంగా ప్రతి ఒక్కరు తమ ఇంటిపైకప్పుపై జాతీయ జెండాలను ఏర్పాడు చేడయం జరిగిందన్నారు. అలాగే జాతీయజెండాలను స్వచ్ఛంధంగా స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియ, ఏబీవీపీ,మరికొందరు ఉచితంగా పంపిణీ చేయాగా ఫోస్టుఅఫీసు యందు అమ్మడం కూడా జరిగిందన్నారు. దీంతో ప్రతి ఒక్కరు ఇంటిపైకప్పు జాతీయజెండాను ఏర్పాటు చేసి వందనం చేయడం జరిగిందన్నారు.

## 77 మందికి ప్రశంస పత్రాల పంపిణికి ఏర్పాట్లు

**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 14, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో 76వ స్వాతంత్ర్య దినోత్సవేడుకలను పురష్కరించుకొని వైద్యశాఖలో పనిచేస్తునన 77 మందికి కమాండేషన్ సర్టిఫికెట్ల పంపిణికి ప్రతిపాదనలు పంపినట్లు డిఎంఅండ్‌హెచ్ఓ డా.వెంకటరమణ తెలిపారు. జిల్లాలోని వివిధ క్యాడర్‌లో పనిచేస్తున్న వైద్యులకు, ఎంపిహెచ్ఇఓలకు, అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్లకు ప్రోగ్రాం అఫీసర్లకు, డిపిఎంఓ, ఎన్‌సిడిలకు, ఎస్ఓలకు డిఇఎంఓలకు, సిబి సెంటర్ సిబ్బందికి, డిపిఎంఓ ఫార్మసిస్టులకు,మెడికల్ అఫీసర్లకు, పిహెచ్ఎన్‌లకు, ఎంపిహెచ్ఎస్‌లకు, హెల్త్‌ఎడ్యూకేటర్లకు, స్టాఫ్‌నర్సులకు, ల్యాబ్‌టెక్నిషియన్లకు, సీనియర్ అసిస్టెంట్‌లకు, డ్రైవర్లకు, ఆఫీస్ సబార్డినేట్‌లకు అందరికి కలిపి 77 మందికి నేడు జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రశంసపత్రాలు ఇచ్చేందుకు సిద్ధం చేశారు. కలెక్టర్‌చే ప్రశంసపత్రాలు అందుకుంటున్న వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగులందరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు మర్రి బాస్కర్ అభినందనలు తెలిపారు.

## ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధునికి సన్మానం



**కర్నూలు విద్య, ఆగష్టు 14, ప్రభాతవార్త:** భారతదేశ 75వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఆ ంధ్రప్రదేశ్ ప్రబుత్వం కర్నూలు నగరంలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోదులు గాడిచెర్ల హరి సర్వోత్తమరావు మనువడు గాడిచెర్ల మోహన్‌రావును ఆదివారం ప్రభుత ్వం అధికారికంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అద్యక్షులు ఎన్ వెంకటరామరాజు, పాల్గొని శాలువలతో మోహన్‌రావును సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి, హఫీజ్‌ఖాన్, జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు పాల్గొని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## వైభవంగా అజాదీకా అమృత్ మహోత్సవ్



**మహానంది, ఆగష్టు 14, ప్రభాతవార్త:** మహానంది క్షేత్రంలో స్థానిక ప్రజలు, విద్యార్థులు అజాదీకా అమృత్ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మహానందిలోని ఈశ్వర్‌నగర్ కాలనీ నుంచి బారీ జాతీయజెండాతో బయలుదేరి ఆలయ ముందుబాగానికి చేరుకున్నారు. ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డిని వారిని అహ్వన్నించారు. ఆనంతరం ఆలయ మాడవిధుల గుండా జాతీయపతాకంతో ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర అమరవీరుల సేవలను కొనియాడారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో త్యాగధనుల వేషదారణలు అకట్టుకున్నాయి. భారత్‌మాతకి జై అనే నినాదాలతో విద్యార్థులు ప్రధానకూడల్లో ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గిరిజ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ గజిట్ నోటిఫికేషన్ సవరణచేయడంపై హార్షం



**నంద్యాల రూరల్, ఆగష్టు 14, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణానదిపై నిర్మిస్తున్న నాలుగు ప్రాజెక్టులక కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ అనుమతులిస్తు గజిట్ నోటిఫికేషన్‌లో సవరణలు చేయడంపై రాయలసీమ సాగునీటి సాధనసమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి హార్షం వెలిబుచ్చారు. ఆదివారం విలేఖరులతో మాట్లాడుతూ తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా వెలుగుగొండ ప్రాజెక్టులకు అనుమతులు లేవని గత సంవత్సరం జూలై 15న కృష్ణానది యాజమాన్యం బోర్టు నోటిఫకేషన్‌లో పేర్కొన్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు రాశామని ఆయన తెలిపారు. ఈలేఖల్లో వివరణలతో కూడిన పలు సూచనలు పొందపరచడమైందని తెలిపారు. ప్రాజెక్టులను గుర్తించి సవరణలతో కూడిన తాజా నోటిఫికేషన్ విడుదల చేయాలని ఈవిషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మీద వత్తిడి తీసుకురావాలని సమితి పలుపోరాటాలు చేసిందని గుర్తుచేశారు, ఈనేపద్యంలో కృష్ణాయాజమాన్యం బోర్డు నోటిఫికేషన్ సవరణలకు కేంద్రం దృష్టికి స్వయంగా ఈవిషయాన్ని ముఖ్యమంత్రికి అందుకు కేంద్రానికి అభినందలు తెలిపారు.

## 23న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్

**కర్నూలు విద్య, ఆగష్టు 14, ప్రభాతవార్త:** నగరంలోని ఆదివారం సిపిఐ జిల్లా కార్యాయలంలో విద్యార్థి సంఘాల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీరాముడు గౌడ్, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి భాస్కర, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రఫీ, నాగరాజు, డిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మహేంద్ర, ఎఐఎస్ఏ జిల్లా కార్యదర్శి శరత్, యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మునిస్వామి, ఎఐఆర్ఎస్ఓ జిల్లా కార్యదర్శి ఆనంద్‌లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిస్కరించాలని, ఎన్ఇపి 2020ని రద్దుచేయాలని, 3,4,5 తరగతుల విలీనాన్ని అపాలని, 84,85,117 జిఓలను రద్దుచేయాలని, పెండింగ్‌లో ఉన్న పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, విద్యాకానుక కిట్లు ఇవ్వాలని, సాంఘీక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, కామన్ పీజి సెట్‌ను రద్దుచేయాలని, విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని అందుకు నిరసనగా కేజి నుంచి పీజి వరకు రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థలను బంద్ నిర్వహిస్తున్నామని విద్యాసంస్థల యాజమాన్యాలు, తల్లిదండ్రులు అందరు సహకరించాలని కోరారు.

## స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుందాం

**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 14, ప్రభాతవార్త:** భారతేదశం స్వాతంత్ర్యం సాధించి నేటికి 75 సంవత్సరాలు కావస్తున్నా శుభదినం సందర్భంగా ప్రతిఒక్క భారతీయుడు తమ ఇంటిపై భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసి మువ్వన్నెల జెండా వందన సమర్పణ చేసి స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ వారికి ఎదురు తిరిగి బ్రిటిష్‌వారి తుపాకులకు గుండెను అడ్డుపెట్టి ప్రాణత్యాగం చేసి ఈదేశ స్వాతంత్ర్య కోసం ప్రాణాలు అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ భారతదేశాన్ని ప్రపంచ దేశాలలోనే అతిపెద్ద శక్తివంతమైన దేశంగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే క్రమంలో దేశ యువత తమవంతు పాత్ర పోషించాలని భారత ప్రధాని నరేంద్రమోధీ, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పులుపును పురష్కరించుకొని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వర్‌యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ కర్నూలు పార్లమెంట్ జనరల్ సెక్రటరీ బొగ్గుల ప్రవీణ్, ఐటిడిపి కర్నూలు నగర అధ్యక్షులు మంద అఖీల్,టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారన్న, టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షులు దరూరు జేమ్స్, కర్నూలు టౌన్ ఎస్సీసెల్ సోషల్ మీడియా ఇన్‌చార్జీ మంద అజయ్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొని పిలుపునిచ్చారు.

## పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

**ఆదోని రూరల్,ఆగష్టు 14,ప్రభాతవార్త :** పరిసరాల పరిశుభ్రతతోనే ప్రతిఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని సర ్పంచ్ అల్లమ్మగారి సరళమ్మ అన్నారు. ఆదివారం నారాయణ పురం గ్రామంలో సర్పంచ్ అల్లమ్మగారి సరళమ్మ ఆద్వర్యంలో వైసిపి నాయకుడు అల్లమ్మ గారి పురుషోత్తమ్‌రెడ్డి దగ్గరుండి పారిశుద్య కార్మికుల చేత పారిశుద్య పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మనందరి భాద్యత అన్నారు. గ్రామవీధుల్లో డ్రైనేజీల్లో చెత్తాచెదారం తీయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

## ఈక్రాప్ బుకింగ్ తప్పనిసరి

**ఆలూరు,ఆగష్టు 14,ప్రభాతవార్త :** ప్రతి రైతు ఈక్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసుకోవాలని వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లుగౌడ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో పంటలు వేసిన రైతులు ఆర్‌బికెలో వ్యవసాయ అధికారులను సంప్రదించి పంటలు వాటి విస్తీర్ణం తెలియజేసి ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు.

## హెబ్బటంలో ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో స్వర్ణోత్సవాలు

**హొళగుంద,ఆగష్టు 14,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో కమిటీ పాఠశాల నందు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాలు నిర్వహించారు. ముందుగా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పక్కీరప్ప మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75వసంతాలు పూర్తయినా దళితులకు స్వాతంత్ర్యం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి మెంబర్లు హనుమంతు,ఈరన్న,ఎమ్మార్పీఎస్ నాయకులు రాముడు,కర్రి ఈరన్న,పరసప్ప,షేకప్ప,పెద్ద బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా మల్లన్న పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగసు ్టు14,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోసం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకోని దేవస్థానం ఆదివారం నాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్ల పల్లకీ ఉత్సవం కమనీయంగా సాగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో (సర్కారిసేవగా) జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చక సా ్వములు సేవా సంకల్పాన్ని పఠిం చారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## శ్రీశైలంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్



**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు14,ప్రభాతవార్త :** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో బాగంగా ఆదివారంనాడు శ్రీశైలమహాపుణ్యక్షేత్రములో శ్రీశైల జగద్గురు పీఠాదిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ శివాచార్య మహాస్వామి వారి ఆద్వార్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్నవారందరు జాతీయ జెండాను చేతబూని ప్రధాన రహదారులలో ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా జగద్గురు పీఠాదిపతివారి అనుగ్రహ భాషణం చేస్తూ ఎందరో మహనుభావులు త్యాగపలితంగా మనకు స్వాతంత్ర్యం లబించిందన్నారు.అదే విధంగా దేహం కంటే దేశం ముఖ్యమని,ధనం కంటే ధర్మం ముఖ్యమన్నారు.అందుకే ప్రతి పౌరుడు కూడా దేశాభిమానంతో,ధర్మాభిమానంతో జీవనం సాగించాలన్నారు.అదే విధంగా ప్రతి పౌరుడు కూడా దేశ గౌరవాన్ని దేశం యొక్క కీర్తి ప్రతిష్టలు కాపాడేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో శివాచార్య సుగురేశ్వరస్వామి,శివాచార్య జైనాపూర్ స్వామి,శివాచార్య జంఖండీ స్వామి,పలువురు దేవస్థానం అదికారులు పాల్గొన్నారు.

## ఉత్తేజభరితమైన దేశభక్తి బృందనృత్యాల అలరించాయి



**నంద్యాల, ఆగష్టు 14, ప్రభాతవార్త:** కళారాధన నంద్యాల అధ్వర్యంలో దేశస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకొని అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ఆదివారం నంద్యాల మునిసిపల్ టౌన్‌హాల్‌లో జూనియర్, సీనియర్ విభాగాల్లో దేశభక్తి బృందనృత్యాల పోటీలు అలరించాయి. రోటరీక్లబ్, ఐఎంఎ అధ్వర్యంల ఈకార్యక్రమాలు నిర్వహించారు. డా.అనిల్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి సీనియర్ రోటేరియన్ నిచ్చెనమెట్ల సుబ్బరామయ్య నటరాజ విగ్రహానికి పూలమాలలతో అలంకరించారు. ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా.రవికృష్ణ ఈకార్యక్రమాలను పర్యవేక్షించారు. ఉత్తేజభరితమైన దేశభక్తి బృందనృత్యాలు అహుతులను విశేషంగా అకట్టుకున్నాయి. ప్రత్యేకమైన దుస్తులతో చక్కటి హావభావాలతో ఉద్వేగపూరితమైన దేశభక్తి పాటలకు చేసిన బృంద నృత్యాలు బాలల ప్రతిభకు అద్దం పట్టాయి. దేశభక్తి బృందనృత్యాలతో కళావేదిక పుణితమైంది. ఎన్‌సి మోహన్‌రెడ్డి, చిత్తులూరి రామచంద్రయ్య, హరినాథ్, బాలక్రిష్ణయ్య, మున్నా, రామచంద్ర పర్యవేక్షించారు. సోమవారం అజాదీకా అమృత్ మహోత్సవ ముగింపు వేడుకల్లో కళార్చన పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం ఉంటుందన్నారు. దేశనాయకులు వేషదారణ పోటీలు బహుమతి పొందిన బృంద నృత్యాల ప్రదర్శనలుంటాయన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆదోనిలీగల్, ఆగస్టు14, ప్రభాతవార్త ;** పట్టణంలోని ప్రియదర్శిని బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ప్రియదర్శిని బ్యాంకు 25వ వార్షిక సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకు మూలధనం రూ.1.80 కోట్లు అని, ఈ యేడాది మార్చి 31వ తేదీ వరకు బ్యాంకు డిపాజిట్లు రూ.53 కోట్లు వచ్చాయన్నారు. ఇందులో రుణాలు రూ.31 కోట్లు ఇచ్చామని, ఈ యేడాది లాభం రూ.61 లక్షలు వచ్చిందన్నారు. సంవత్సరానికి డివడెంట్ 9 శాతం ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ లక్ష్మణ్‌రావు, డైరెక్టర్ నారాయణరెడ్డి, దర్శన్‌లాల్, దీపక్, నరేంద్రకుమార్, దిశ, దశరథరామిరెడ్డి, బ్యాంకు సీఈఓ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# మహాత్మగాంధీ అడుగుజాడల్లో నడిచిన పుణ్యపురుషుడు

## - స్వాతంత్ర్య సమరయోధుడుగా నంద్యాల గాంధీ కాదరబాదర నరసింగరావు

**నంద్యాల విద్య, ఆగష్టు 14, ప్రభాతవార్త:** అహింసా మార్గంలో స్వాతంత్ర్య ఉద్యమం చేపట్టి జాతిపిత మహాత్మగాంధీ అడుగుజాడల్లో నడిచి కాదరబాదర నరసింగరావు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని పేదలకు ఉచితంగా విద్యతో పాటు అనేక సేవా కార్యక్రమాలు అలవర్చి అంటరాని తనాన్ని పారద్రోలేందుకు పలు కార్యక్రమాలు చేపట్టి నంద్యాల గాంధీగా పేరుతెచ్చుకున్నారు. అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా 75వ స్వాతంత్ర్య దినోత్సవ ముగింపు వేడుకల్లో భాగంగా 76వ స్వాతంత్ర్య దినోత్సవానికి స్వాగతం పలుకుతూ నరసింగరావుపై ప్రత్యేక కథనం. 1988 నవంబర్ 14న నంద్యాలో నరసమ్మ, వెంకటసుబ్బా రావు పుణ్యదంపతులకు జన్మించారు. నంద్యాల్లోనే హైస్కూల్ విద్యను ముగించి, మద్రాస్ క్రిస్టియన్ కళాశాలలో ఇంటర్మీడి యట్ పూర్తిచేసి జాతిపిత మహాత్మగాంధీ ఉద్యమంలోపాల్గొనాలని పిలుపు మేరకు స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొని దేవసేవకు అంకితమయ్యారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాయుతంగా పోరాటం చేశారు. 1910లో కాంగ్రెస్ లో చేరి ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారు. జైలుపాలైన దేశభక్తుల కుటుంబ సభ్యులకు తన ఇంటియందే ఆశ్రయమిచ్చారు. 1930లో నంద్యాలకు మహాత్మ గాంధీ వచ్చినప్పుడు నరసింగరావు తన ఇంట్లోనే అతిధ్యమిచ్చారు. గాంధీజి ప్రసంగానికి తెలుగులో అనువాదం చేశారు. పేదల విద్యకోసం అనాడే లక్షల రూపాయలు ఖర్చు చేసి కుల రహిత సమాజాన్ని నిర్మించాలనే ధృడసంకల్పంతో ముందుకు సాగారు. 1937లో మద్రాస్‌లో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి నరసింగరావు విజయవంతం చేసి రాయలసీమ ప్రజలను ఉద్యమాల వైపు మళ్లించిన గొప్ప వ్యక్తి అన్నారు. 1935లో డా.రాజేంద్ర ప్రసాద్ నంద్యాలకు వచ్చి బహిరంగ సభ నిర్వహించారు. ఆయన ప్రసంగాన్ని కూడ నరసింగరావు తెలుగులో అనువదించారు. స్వాతంత్ర్యం అనంతరం 1952లో తొలి రాష్ట్రపతిగా రాజేంద్రప్రసాద్, తొలి ప్రధానిగా జవహార్‌లాల్ నెహ్రూ నంద్యాలకు వచ్చినప్పుడు వారి ఇంట్లోనే బస చేశారు.నేడు రెండవ స్వాతంత్ర్య పోరాటానికి ఊరికోక కాదర బాదర నరసింగరావు కావాలని లోక్‌సత్తాపార్టీ అధ్యక్షులు డా.జయప్రకాష్‌నారాయణ పేర్కొనడం విశేషం. బ్రహ్మణ కులంలో జన్మిచినప్పటికి అంటరానితనంపై రాజీలేని పోరాటం చేసి వారితో సహపంక్తిభోజనం చేసి రైతు పక్షపాతి అనిపించుకున్నారని, నంద్యాల నడిబోడ్డులో 4 ఎకరాల స్థలాన్ని స్కూల్‌కు దానంగా ఇచ్చారని నేడు అది కోట్ల రూపాయల విలువ చేస్తుందని అందుకే ఆ పాఠశాలకు కాదర బాదర నరసింగరావు మెమోరియల్ పాఠశాల అనేపేరు పెట్టామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పట్టణానికి మొట్టమొదటి మున్సిపల్ ఛైర్మన్‌గా ఉండి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని ఆయన కుమారుడు విశ్రాంత అంతర్జాతీయ వ్యవసాయ శాస్త్రవేత్త డా.రవీంధ్రనాథ్, డా. ఉదయ్‌శంకర్‌లు పేర్కొన్నారు. నంద్యాల గాంధీగా పేరుపొం దిన నరసింగరావు నంద్యాల నివాసి కావడం ఎంతో ఆనందించదగ్గ విషయమని మాజీ మున్సిపల్ ఛైర్మన్ దేశం సులోచన పేర్కొన్నారు. ఈయనను నంద్యాల ప్రజలు స్మరించుకోవడంలో స్వాతంత్ర్య ఉద్యమాల్లో



## భక్తుల రద్దితో పోటేత్తిన శ్రీశైలక్షేత్రం..

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు14, ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం ఆదివారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిటకిటలాడాయి.శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది.కాగా వరుసగా మూడు రోజులపాటు సెలవు దినాలు రావడంతో, శ్రీశైలం జలశయం గేట్లను తేరవడంతో భక్తులు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు.శ్రీశైలం రహదారులన్ని వాహనాల రద్దితో కిక్కిరిసిపోయాయి.అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మొక్కులను తీర్చుకునేందుకు తలనీలాలు సమర్పిస్తు తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. మల్లన్న దర్శనాభాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో అలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. దర్శనభాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అధికారులు ఎటువంటి ఇబ్బందుల తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. భక్తుల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న అధికా రుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది.కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.గంగమ్మ తల్లిని సైతం తమ ధైవంగా బావిస్తూ మల్లన్న దర్శనం చెసుకుంటు భక్తులు పనితులౌవుతున్నారు.



## ఉర్దూ యూనివర్సిటీ తిరంగా బైక్ ర్యాలీ




**కర్నూలు, ఆగష్టు 14, ప్రభాతవార్త :** డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆదివారం కర్నూలు నగరంలో తిరంగా బైక్ ర్యాలీని నిర్వహించారు. స్థానిక యూనివర్సిటీ నుంచి ప్రారంభమైన తిరంగా ర్యాలీ గుత్తి రోడ్డు, బిర్లా గేట్, గాయత్రి ఎస్టేట్, వినాయక్ ఘాట్, కలెక్టరేట్ మీదుగా తిరిగి యూనివర్సిటీ చేరుకుంది. ఈ ర్యాలీని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్బంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం స్ఫూర్తితో హర్ ఘర్ తిరంగా ఉద్యమం ప్రతి ఒక్కరిలో దేశ భక్తి ని నిపిందని అన్నారు. దేశ స్వాంతంత్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన త్యాగ మూర్తులను స్మరించుకోవడమే నిజమైన దేశ భక్తి అన్నారు. ఈ రోజు నిర్వహించిన తిరంగా బైక్ ర్యాలీ లో తనతో పాటు యూనివర్సిటీ సిబ్బంది, విద్యార్థులు చాలా ఉత్సహంగా పాల్గొని స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో తమ దేశ భక్తి ని చాటి చూపడం చాలా సంతోషకారం అన్నారు.న ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ జె. ఎండ్. షఫీ, ఎన్.ఎస్.ఎస్. సమన్వయకర్త డాక్టర్ ఎస్.ఎస్.ఎం.హుస్సేని, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటుకు నోటు కేసులో చంద్రబాబు ఆడియోను అమెరికాలో టెస్ట్ చేయించాలి

**కర్నూలుక్రైం, ఆగస్టు14, ప్రభాతవార్త:** ఓటుకు నోటు కేసులో టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆడియో పై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ చేయించాలని హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ అన్నారు.కర్నూలులో గోరంట్ల మాధవ్‌కు కురువ సంఘం నేతలు ఘనంగా స్వాగతం పలికారు. టోల్‌ప్లాజా నుంచి బళ్లారి చౌరస్తా వరకు గోరంట్ల మాధవ్‌కు స్వాగతం తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మీ ఆడియోను పరీక్షచేయించి ఫేక్ అని నిరూపించగలిగారా అని టీడీపీ నేతలను ప్రశ్నించారు గోరంట్ల మాధవ్.తన వీడియో పై పోలీసులను స్వతంత్రంగా దర్యాప్తు చేయాలని ఆయన సూచించారు. బీసీలను అణగదొక్కేందుకు తన పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.చంద్రబాబుకు చెందిన ఆడియోను అమెరికాలోని ల్యాబ్‌లో పరీక్ష చేయించాలని ఆయన కోరారు.ఒరిజనల్ వీడియో తన వద్ద ఉందని పోలీసులు అడిగితే వీడియో ఇస్తానని గోరంట్ల మాధవ్ చెప్పారు.ఫేక్ వీడియో పై దుష్ప్రచారం చేస్తున్నారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియో ఒరిజినల్ వీడియో అని అమెరికా ల్యాబ్‌లో తేల్చినట్లుగా టీడీపీ నేతలు చెప్పడం దుర్మార్గమన్నారు.తాను తప్పు చేయలేదన్నారు.అంతేకాదు కులాల మధ్య చిచ్చుపెట్ట లేదని ఆయన స్పష్టం చేశారు.ఫేక్ వీడియోలతో బలహీన వర్గాలను చంపాలని చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం నెరవేరదని ఆయన చెప్పారు.ఈనెల 10వ తేదిన ఈవీడియో అసలుదికాదని నకిలీదని అనంత పురం ఎస్పీ పక్కీరప్ప ప్రకటించారన్నారు.ఈ వీడియో పోస్టు చేసిన వారి కోసం దర్యాప్తు చేస్తున్నమన్నారు.ఈ వీడియో మార్ఫింగ్ లేదా ఎడిటింగ్ చేసినట్లు ఉందన్నారు.ఒరిజినల్ వీడియో దొరికితే ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపుతామని ఎస్పీ చెప్పారన్నారు.



## బాధ్యత ప్రభుత్వానిదే..

### -ఉపాధ్యాయులతో పోరు ప్రభుత్వానికి మంచిది కాదు : ఎమ్మెల్సీ



**నంద్యాల విద్య, ఆగష్టు 14, ప్రభాతవార్త:** రెండు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ ఉత్తర్వులు 72, 73, 74 అమలుచేసే బాధ్యత ప్రభుత్వానిదే అని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తినరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఎస్టీయు జిల్లా కార్యవర్గ సమావేశం నంద్యాల్లో పిజి కళాశాల యందు జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు అజాంబేగ్, మౌలాలి అధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిమ్మన్నలు ప్రసంగించారు. రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ఎస్జీటి టీచర్లకు, హెచ్ఎంలకు పదోన్నతుల కోసం ఎంతకాలం ఎదురుచూడాలని అవేశపడ్డారు. ప్రతి రెవిన్యూ డివిజన్‌కు ఒక డిప్యూటి డిఇఒ పోస్టు అప్‌గ్రేడ్ అయిన 692 ఉన్నత పాఠశాలల్లో హెచ్ఎం పోస్టులు, 292 హైస్కూళ్ళను కళాశాలలుగా మార్చిన వాటిలో పిజిటి పోస్టుల భర్తీచేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దుకు జిపిఎస్ ప్రత్యామ్నాయం కాదని ఓపిఎస్ ముద్దంటూ పేర్కొన్నారు. విద్యారంగ సంస్కరణలో ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలన్నారు. జిఒ నం. 117 వల్ల ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, విలీనం తక్షణమే విరమించాలని కోరారు. యాప్‌ల భారం ఉపాధ్యాయులకు తలకుమించిన భారమన్నారు. పెండింగ్ బకాయిలు కోట్లాది రూపాయలు ఉపాధ్యాయులకు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలని, ఉపాధ్యాయులతో సఖ్యతగా ఉంటే ప్రభుత్వానికి మనుగడ ఉంటుందన్నారు. డిఎలు, పిఎఫ్‌లు, పిఆర్సీ బకాయిలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాధరెడ్డి, సుబ్బరాయుడు, ఉపాధ్యాయవాణి సందేహాల రచయిత రమేష్, వెంకటరామిరెడ్డి, శ్రీనివాసులు, శివశంకర్, ప్రసాద్, జివిఎస్ ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర సాంకేతిక కన్వీనర్ గిరిబోయిన నాగేంద్ర కుమార్‌తో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన



**నంద్యాల, ఆగష్టు 14, ప్రభాతవార్త:** నంద్యాల నూతన జిల్లాగా ఏర్పడిన తరువాత మొట్టమొదటిసారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక నిర్వహించేందుకు ఏర్పాట్లను నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పరిశీలించారు. ఆదివారం ఉదయం స్థానిక బొమ్మలసత్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు 76వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు అధికారులు అన్నిఏర్పాట్లు పూర్తిచేశారు. మైదానం మొత్తం అలంకరించారు. జెండాలను పాతి మైదానాన్ని అంతా కంకర, ఇసుకతో నింపి చదును చేశారు. మైదానంలో ఎక్కడా ఎలాంటి పొరపాటు జరగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లను పరిశీలించారు. రాత్రి సమయాల్లో పోలీసుల సమక్షంలో బందోబస్తు నిర్వహించారు. సోమవారం ఉదయం జరిగే స్వాతంత్ర్య వేడుకలకు ప్రజలు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆర్ రమణ, సోషల్‌మిడియా రాష్ట్ర అధ్యక్షులు పిపి మదుసూధన్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన మహానంది క్షేత్రం

**మహానంది, ఆగష్టు 14, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రానికి భక్తులు వరుస సెలవులు రావడంతో క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. శ్రావణమాసం ఆదివారం సెలవుదినం కావడంతో ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్నాటక, మహారాష్ట్ర భక్తులు క్షేత్రానికి వేలాదిగా తరలివచ్చారు. కోనేరులో పుణ్యస్నానాలు అచరించి స్వామి అమ్మవార్ల దర్శనానికి క్యూలైన్లు దరిశించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు భక్తలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఇఒ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో అన్నిఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షించారు.



## జిల్లాలో 2,622 కేసులు పరిష్కారం..

### - జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



**కర్నూలు, ఆగస్టు 14, ప్రభాతవార్త :** జిల్లాలో నిర్వహించిన జాతీయ స్థాయి లోక్ అదాలత్ లో కర్నూలు జిల్లాలో పెండింగ్, ట్రయల్ దశలో ఉన్న కేసులు , ప్రత్యేక, స్థానిక చట్టాలకు సంబంధించి మొత్తం పెండింగ్ లో ఉన్న 2,622 కేసులు పరిష్కారం అయినవని ఆదివారం జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సంధర్భంగా లోక్ అదాలత్‌లో పరిష్కరించిన వివరాలను ఎస్పీ వెల్లడించారు. 2,225 ఐపీసీ కేసులు పరిష్కారం అయినవని రాష్ట్రంలోనే అత్యధిక సంఖ్యలో కేసులు కర్నూలు జిల్లా లో పరిష్కారం కావడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కేసుల పరిష్కారానికి సహకరించిన (సెక్రటరీ / సీనియర్ సివిల్ జడ్జి) డీఎల్ఎస్ఏ కన్వీనర్ సిహెచ్. వెంకట నాగ శ్రీనివాస రావుకు, ఆదొని, పత్తికోండ, కర్నూలు, డోన్, ఎమ్మిగనూరు, ఆలూరు మేజిస్ట్రేట్ లకు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేశారు. లోక్ అదాలత్‌లో ఉభయులు రాజీపడ తగిన క్రిమినల్ కేసులు, చిన్న చిన్న తగాదాలు, కుటుంబ తగాదాలు పరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపట్టామన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందు నుంచి అన్ని పోలీస్ స్టేషన్ల పోలీసు అధికారులను అప్రమత్తం చేసి కేసుల పరిష్కారానికి కృషి చేశామన్నారు ఆయా పోలీస్ స్టేషన్ లలో కుటుంబ తగాదా కేసులు, ఇంకా ఇతర రాజీ పడదగ్గ కేసులను గుర్తించి ఫిర్యాదుదారులకి మరియు కక్షి దారులకి నోటీసులు అందజేసి వారిని న్యాయస్థానంలో రాజీపడే విధంగా, ప్రతి స్టేషన్ అధికారిని పర్యవేక్షించామన్నారు. 2 రోజుల పాటు కక్షిదారులకు ఆయా పోలీసు స్టేషన్‌లలో సత్వర న్యాయమేళా కౌన్సిలింగ్ నిర్వహించి లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన న్యాయం పొందాలని పిలుపునిచ్చామన్నారు. సూచనలు చేస్తూ ఫిర్యాది దారులకు, కక్షిదారులకు వివిధ కేసుల నుంచి ఉపశమనం కల్పించామన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా ప్రజల నుంచి భారీ స్పందన వచ్చిందన్నారు. భారీ సంఖ్యలో కేసులు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుని అందరూ ఒక టీం వర్క్ తో మంచిగా కృషి చేయడం వలనే ఇంతటి భారీ స్పందన వచ్చిందని జిల్లా ఎస్పీ గారు పోలీసు అధికారులు , సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.
































